ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.10.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నూలు వడకే వారి వేతనం 25% మగ్గం నేత కార్మికుల వేతనం ఏడు శాతానికి పెంచి నిన్నటి నుంచి అమలు చేసినట్లు కేంద్ర సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.
2. ఈరోజు ప్రారంభమైన నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
3. మధ్య ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య విమాన ప్రయాణాల కు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి.
4. ఐసీసీ మహిళల టీ 20 ప్రపంచకప్ తొమ్మిదవ ఎడిషన్ ఈరోజు షార్జాలో ప్రారంభం కానుంది.

-------

## KHADI WAGE HIKE

నూలు వడకే వారి వేతనం 25% మగ్గం నేత కార్మికుల వేతనం ఏడు శాతానికి పెంచి నిన్నటి నుంచి అమలు చేసినట్లు కేంద్ర సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందుకు సంబంధించి గత నెల 17వ తేదీన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. నూలు వడికేవారికి గతంలో ఒక్కో కండెకు పది రూపాయల లభిస్తుండగా, ప్రస్తుతం 12 రూపాయల యాభై పైసలు లభిస్తాయని ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఛైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత పది సంవత్సరాల పద వీకాలంలో వేతనాలు 213% మేరా పెరిగాయని తెలిపారు. ఈరోజు నుంచి ఈనెల 30వ తేదీ వరకు ఖాదీ

ఉత్పత్తులపై 20% రాయితీ , గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులపై 10% రాయితీ లభిస్తుందని మనోజ్ కుమార్ తెలిపారు.

NSD

**PM - NAVRATRI**

ఈరోజు ప్రారంభమైన నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరికీ శుభప్రదంగా ఉండాలని మోదీ సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు. నవరాత్రుల మొదటి రోజున తాను ముకుళిత హస్తాలతో మాతా శైలపుత్రికి ప్రార్ధనలు చేశానని ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**J&K-NAVRATRI FESTIVAL**

కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో కూడా , పవిత్ర నవరాత్రి ఉత్సవాలను మతపరమైన భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈరోజు తెల్లవారుజాము నుండి, భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కాట్రాలోని మాతా వైష్ణో దేవి మందిరానికి తరలివస్తున్నారు. మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రంలోని పవిత్ర గుహలో ఉన్న "దుర్గా" , "మహా కాళి", "సరస్వతి" దేవిని దర్శించుకుం టున్నారు. కాశ్మీర్ డివిజన్‌లో కూడా , ఈరోజు మొదటి నవరాత్రి సందర్భంగా భక్తులు అక్కడి ఆలయాలను సందర్శిస్తున్నారు. "కాశ్మీర్ లోయలో , భక్తులు శ్రీనగర్‌లోని దుర్గానాథ్ ఆలయం, తుల్ముల్లా గందర్‌బల్‌లోని మాతా రాగినా ఆలయం, ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలోని టిక్కర్‌లో గల ఖీర్ భవాని ఆలయాలను దర్శించుకుంటున్నారు. బారాముల్లాలోని వితస్తా నది ఒడ్డున ఉన్న శైలపుత్రి ఆలయంలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు . ఈరోజు ప్రారంభమైన నవరాత్రులను అత్యంత పవిత్రమైనవిగా భావిస్తారు.

NSD

**<u>కిషన్ రెడ్డి ప్రెస్ మీట్</u>**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో పేద ప్రజల ఇళ్ళు కూలుస్తూ ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు హైదరాబాదులో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, హైడ్రాకు పెట్టే ఖర్చులో సగం ఖర్చుతో నగర డ్రైనేజీ వ్యవస్థను బాగుపరచడం కోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సలహా ఇచ్చారు. పేదల ఇల్లు కూల్చివేయటం అవివేక, దుందుడుకు నిర్ణయంగా మంత్రి అభివర్ణించారు. ఇటువంటి చర్యలను తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, దీనికి అనుగుణంగా కార్యాచరణను తమ పార్టీ రూపొందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈమధ్య కాలంలో బి ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీల నాయకులు అనుచిత భాషను వాడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నా రని, ఈ రెండు పార్టీలను ప్రజలు బహిష్కరించాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పేర్కొన్నారు.

NSD

## TELANGANA - G KISHAN REDDY

మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా మరోచోటికి తరలించబడుతున్న కుటుంబ సభ్యులతో కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. అంబర్ పెట్ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలో నివసిస్తున్న కుటుంబాలను మంత్రి కలుసుకొని వారికి మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం సొంత ఇళ్లను నిర్మించుకోవడానికి సహాయం అందిస్తుందని పేదల ఇళ్ళను ఎట్టి పరిస్థితుల్లో కూల్చమని తెలిపారు. మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా మూసీ నది ఒడ్డున గుర్తించిన ఇళ్లను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిన సంగతీ తెల్సిందే. పేద ప్రజలు తమ కష్టార్జితంతో ఇళ్ల స్థలాలను కొని ఇళ్లను నిర్మించుకొని 30-40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని వారికి ప్రభుత్వం స్థలాలను ఇవ్వలేదని అన్నారు. మూసీ నది ఒడ్డున ఉన్న ఇళ్లను కూల్చి వేయడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. దసరా బతుకమ్మ, పండుగల సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లో భయాందోళనలు కల్పిస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక

అధ్యక్షుడు కే తారకరామారావు ఆరోపించారు తమ ఇల్లు ఏ క్షణమైనా కూలిపోతాయన్న భయంతో పేద ప్రజలు జీవిస్తున్నారని తారకరామారావు అన్నారు

**MSL**

## GLOBAL AIR TRAVEL DISRUPTION

మధ్య ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య విమాన ప్రయాణాల కు తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా విమానాలు దారి మళ్లించడం లేదా రద్దు అవుతున్నాయి. ముఖ్యంగా లేబనాన్, ఇజ్రాయిల్ కువైట్ లోని విమానాశ్రయాల్లో విమానాల రాకపోకల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా ఇరాన్ గగనతలంలో యూరోపియన్ ఎయిర్ లైన్స్ సర్వీసులు జరపరాదని, యూరోపియన్ యూనియన్ విమాన భద్రతా సంస్థ సలహా జారీ చేసింది. మంగళవారం నాడు ఇజ్రాయిల్ పై ఇరాన్ దాడి జరిపిన దరిమిలా ప్రతి దాడులు చేస్తామని ఇజ్రాయిల్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ సూచన జారీ చేశారు. ఈ సూచన ఈ నెలాఖరు వరకు అమలులో ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో కూడా యూరోపియన్ యూనియన్ విమానాలు ఇరాన్ గగనతలంలో కి ప్రవేశించరాదని సూచించింది. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరే విమానాలు పశ్చిమాసియా మీదుగా కాకుండా ఇతర మార్గాల్లో ప్రయాణాలు జరుపుతూ, గమ్యస్థానాలు చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

NSD

## GUTERRES- PEACEKEEPING

లెబనాన్ లో ఇజ్రాయెల్ - హిజ్బుల్లా మధ్య పెరుగుతున్న ఘర్షణల నుండి ప్రమాదాలను ఎదుర్కొంటున్న లెబనాన్‌లో శాంతి పరిరక్ష ణ కోసం సైన్యాన్ని పంపించిన భారత్ కు, ఇతర దేశాలకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ అభినందనలు తెలిపారు. పశ్చిమాసియా పరిస్థితిపై నిన్న జరిగిన భద్రతా మండలి అత్యవసర సమావేశంలో

మాట్లాడుతూ గుటెర్రెస్, లెబనాన్ లోని ఐక్యరాజ్యసమితి మధ్యంతర దళం , UNIFIL శాంతి పరిరక్షకులు అక్కడే ఉన్నారని, ఇజ్రాయెల్ పునరావాస సహాయం కోరిందని అన్నారు.

NSD

## REV. ICC WOMEN T20 WORLD CUP (V/C)

ఐసీసీ మహిళల టీ 20 ప్రపంచకప్ తొమ్మిదవ ఎడిషన్ ఈరోజు షార్జాలో ప్రారంభం కానుంది. ప్రారంభ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ , స్కాట్‌లాండ్ తలపడతాయి. రేపు న్యూజిలాండ్‌తో జరగబోయే మ్యాచ్ లో భారత్ జట్టుకు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం వహిస్తారు. కాగా ఈ ఆదివారం నాడు భారత్ – పాకిస్థాన్ ల మధ్య ఆసక్తికర మ్యాచ్ జరుగుతుంది. దీప్తి శర్మ, రాధా యాదవ్, సజన సజీవన్ , ఆశా శోభనా జాయ్ , తనూజా కన్వర్ , శ్రేయాంక పాటిల్ భారత జట్టులో ఉన్నారు. గత మూడు టీ 20 ప్రపంచకప్‌లను గెలుచుకున్న గ్రూప్ Aలో గత ఛాంపియన్ ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక ఉన్నాయి . గ్రూప్ Bలో బంగ్లాదేశ్ , ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ఉన్నాయి.

NSD

## KHADI WAGE HIKE

Union Ministry of Micro, Small, and Medium Enterprises has announced that the 25 percent increase in the wages of spinners and the seven percent increase in the wages of loom weavers have come into effect from October 2. This announcement was made on the 17th of last month. The Chairman of the Khadi and Village Industries Commission, Manoj Kumar, stated that spinners who previously earned 10 rupees per hank will now receive 12.50 rupees. Mr. Kumar emphasized that, during Prime Minister Narendra Modi’s tenure over the past decade, wages have increased by nearly 213 percent, symbolizing the economic empowerment of rural India through Khadi. He also announced a 20 percent discount on Khadi products and a 10 percent discount on Village Industries products. He added that the discount campaign, which began today, will continue nationwide until the 30th of next month. The Chairman credited Prime Minister Modi’s leadership for transforming the lives of spinners and weavers through the Khadi Revolution. He further mentioned that the Khadi sector’s business crossed 1.55 lakh crore rupees in the last fiscal

year.

**CB/SUMIT/ANAND/**0345

**PM - NAVRATRI**

Prime Minister Narendra Modi has wished the people on the auspicious occasion of Navratri that began today. In a social media post, Mr Modi said, may this holy festival, dedicated to Shakti Vandana, prove to be auspicious for everyone? The Prime Minister added that on the first day of Navratri, he has offered his prayers to Maa Shailputri with folded hands. He has hoped that everyone be blessed by her grace and his prayer to the Goddess is for all the country-people.

**<><>ADARSH/0920**

**J&K-NAVRATRI FESTIVAL**

In the Union Territory of Jammu and Kashmir also, auspicious Navratri festival is being celebrated with religious fervour and gaiety. Since early morning today, devotees have been thronging Mata Vaishno Devi Shrine at Katra from various parts of the country and pay their obeisance to Goddess "Durga", Goddess "Maha Kali" and Goddess "Saraswati" inside the holy cave of Mata Vaishno Devi Shrine situated on the Trikuta Hills in Reasi district of Jammu and Kashmir. In Kashmir Division also, devotees are visiting temples on the occasion of first Navratri today. To know more, let's listen to our Srinagar Correspondent:-

**[V/C-SUNIL KOUL]**

***"In the Kashmir Valley, devotees have been visiting Durga Nath Temple in Srinagar, Mata Ragyna temple at Tulmulla Ganderbal and Kheer Bhawani temple at Tikkar in north Kashmir's Kupwara district since early this morning to offer their prayers to the Goddess Durga in the form of "Maa Shailputri" on the occasion of first Navratra today. Devotees are also thronging in large numbers at Shailputri Temple on the banks of Vitasta River in Baramulla to pay their obeisance to the Goddess. The nine days of Navratri which began today are considered most sacred and auspicious and it reminds the devotees that how Maa Durga defeated and killed demon Mahishasur and established righteousness in the universe. Meanwhile, Lieutenant Governor***

***Manoj Sinha has greeted the people on the auspicious occasion of Sharad Navratri. In his message, he has prayed for a better future and prosperity of the Union Territory of Jammu and Kashmir and well-being of its people. This is Sunil Koul for Akashvani News from Srinagar."***

**SUNIL KOUL/SRINAGAR/MAIL/1119 HRS**

**TELANGANA - G KISHAN REDDY**

Union Minister G Kishan Reddy has met the families being relocated as part of the Musi River Beautification Project. Speaking after meeting the families from various colonies in Amberpet Assembly constituency and extending support, he said the Central Government will extend assistance to construct the houses but not demolish them. The state government had proposed to relocate some identified houses which are close to Muri River bed, as part of the Musi River Beautification Project. Mr Reddy said the colonies are around 30-40 years old and the poor people by working hard bought the land and built their houses there. He said the land was not given to them by the government. He warned the state government that his party will not allow the demolition of the houses. Bharat Rashtra Samiti (BRS) working president KT Rama Rao also launched a sharp criticism against Telangana Chief Minister Revanth Reddy, alleging him of creating chaos and misery for the people of Hyderabad, especially during the festive seasons of Dussehra and Bathukamma. He said poor people in the area are living in constant fear of their homes being demolished, uncertain of when the government might act.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0745**

**GUTERRES- PEACEKEEPING**

United Nations Secretary General Antonio Guterres has expressed deep appreciation for India and other countries contributing troops to the peacekeeping operation in Lebanon where they face dangers from a growing conflict between Israel and Hezbollah. At an emergency meeting of the Security Council on the West Asia situation yesterday, Mr. Guterres said UN Interim Force in Lebanon, UNIFIL peacekeepers remain in position, and the UN flag continues to fly despite Israel's request to relocate. He reiterated the deep appreciation to the military and civilian members of the UN peacekeeping force, UNIFIL and to troop-contributing countries. Nearly

900 Indian troops are with UNIFIL which is deployed along the Blue Line separating Israel and Lebanon.

**<><>SANYUKTA/IANS/1125**

**SHUKLA MP-II 03.09.204**

**REV. ICC WOMEN T20 WORLD CUP (V/C)**

The ninth edition of ICC Women's T20 World Cup will begin today in Sharjah, UAE. The opening match will feature Bangladesh against debutant Scotland. More from our correspondent:

**(V/C)**

***The final few grains of sand are falling in the hourglass ahead of the Women's T20 World Cup. Captain Harmanpreet Kaur will be leading India's campaign, starting against New Zealand tomorrow. The highly anticipated and fan favorite India vs. Pakistan match is scheduled for this Sunday. India is carrying a spin-heavy bowling arsenal to the stage. With Deepti Sharma, Radha Yadav, Sajana Sajeevan, Asha Sobhana Joy, Tanuja Kanwer, and Shreyanka Patil, the team has versatility and effectiveness in its ranks. Australia, the defending champions who have won the last three T20 World Cups, are in Group A alongside India, New Zealand, Pakistan, and Sri Lanka. Group B includes Bangladesh, England, Scotland, South Africa, and the West Indies. The Indian women's team has yet to hold the trophy at an ICC event, making this tournament a significant opportunity for the Women in Blue. With Shivani Kashyap, this is ,Akashvani news.***

A total of ten teams will be participate in the event which will conclude on 20th of this month.

**SHIVANI/NET/0712**